క్లుప్తంగా

మధ్యాహ్న భోజనం పరిశీలన



బాన్సువాడ: బీర్కూర్ మండల కేంద్రంలో ఉన్న జ్యోతిబాపూలే పాఠశాలను బుధవారం ఎంపీపీ రఘు, ఎంపీడీవో భానుప్రకాష్‌లు సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. గ్రామ కార్యదర్శి సుధాకర్, ప్రిన్సిపల్ ఉన్నారు.

పూడికతీత పనులు..



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ఉపాధి హామీ పథకం కింద నాగిరెడ్డిపేట మండలంలోని లింగంపల్లి కలాన్ శివారులో గల పోచారం ప్రధాన కాలువలో చేపట్టిన పూడికతీత పనులను బుధవారం స్థానిక ఎంపీడీవో రఘు పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరుకు సంబంధించిన మస్టర్లను ఆయన తనిఖీ చేశారు.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు..

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను విద్యాశాఖ రాష్ట్ర అదనపు డైరెక్టర్ శ్రీనివాసాచారి పరిశీలించారు. డీఈవో రాజు, సెక్టోరియల్ అధికారి వేణుశర్మ, ఎంఈవో రామస్వామి పరిశీలకుని వెంట ఉన్నారు. పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు అంబీర్ మనోహర్‌రావు, ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీరాజంలు రాష్ట్ర పరిశీలకుడిని కలిసి విద్యా విషయాలపై మాట్లాడారు.

వైద్య శిబిరం విజయవంతం



భిక్కనూరు: మండల కేంద్రంలోని పాత ఎస్సీ కాలనీలో హైదరాబాద్‌కు చెందిన వెల్‌నెస్ ఆస్పత్రి వైద్యులు గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. 658 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. కొందరికి మెరుగైన వైద్య పరీక్షల నిమిత్తం తమ ఆస్పత్రికి వస్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందిస్తామని వైద్యులు తెలిపారు.

సిద్ధరామేశ్వరాలయంలో పూజలు



భిక్కనూరు: దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు సిద్ధరామేశ్వరాలయాన్ని నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ తన సతీమణితో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వేద బ్రాహ్మణుడు రాజేశ్వరశర్మ ఆలయ చరిత్ర గురించి వారికి వివరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్ర కుమార్ దంపతులను సన్మానించి వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, రామేశ్వర్‌పల్లి ఎంపీటీసీ మద్ది చంద్రకాంత్‌రెడ్డి ఉన్నారు.

'నర్సయ్యకు సంబంధం లేదు'

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ వద్ద పద్మశాలి సంఘం పేరు చెప్పి ఓటర్లకు డబ్బులు ఇస్తానని పేర్లు సేకరించిన విషయంలో సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు ఐరేని నర్సయ్యకు ఎలాంటి సంబంధం లేదని సంఘం జిల్లా కార్యదర్శి బొమ్మర భూమేష్, సహాయ కార్యదర్శి ఇంజమూరి శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిగాద లక్ష్మీనర్సయ్య గ్రామాల వారీగా డబ్బులు ఇస్తానని పేర్లు సేకరించాడని, వర్కింగ్ అధ్యక్షుడు ఐరేని నర్సయ్యకు దాంతో సంబంధం లేదని పేర్కొన్నారు.

బోర్లం ఎంపీటీసీ సస్పెండ్



బాన్సువాడ: బాన్సువాడ మండలం బోర్లం ఎంపీటీసీ శ్రావణితో పాటు ఆమె భర్త, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్‌లను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ తెలిపారు. బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి కాకుండా ఇతర పార్టీకి సహకరించినందుకు బోర్లం ఎంపీటీసీ శ్రావణి, ఆమె భర్త దేవేందర్ రెడ్డి, దేశాయిపేట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ భూనేకర్ ప్రకాష్, మాజీ సర్పంచ్ జ్యోతిలను పార్టీ ఆదేశానుసారం సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.



పిట్లంలో.. కాంగ్రెస్ పార్టీ నాయకులు



నిజాంసాగర్‌లో..



రాజంపేటలో ..



కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ..



తాండూర్‌లో ..

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాలను బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ రచనలో ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆన్నారంలో..



ఎల్లారెడ్డిలో.. వివిధ పార్టీల నాయకులు



బోర్లంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



జిల్లా కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో...



బీబీపేట మండలం జనగామలో ..



లింగంపేటలో ..



బీర్కూర్‌లో ..



బాన్సువాడలో.. కాంగ్రెస్ నేత కాసుల బాల్‌రాజ్

దేవాలయాలను పునరుద్ధరించాలని వినతి



కేవీఆర్‌ను సన్మానిస్తున్న కృష్ణానందస్వామి



సన్మానిస్తున్న ఐకేపీ వీవోఏల సంఘం నాయకులు



సన్మానిస్తున్న పీఎంపీ వైద్యులు



ఉపాధ్యాయ సంఘ నాయకులు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి నియోజకవర్గంలోని ఆలయాలన్నింటినీ పునరుద్ధరించాలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు హనుమాన్ చాలీసా కార్యక్రమాలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని శ్రీరామజప లిఖిత ప్రచారకులు కృష్ణనందస్వామి, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని కోరారు. బుధవారం ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ఐకేపీ వీవోఏలు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి ఎమ్మెల్యే కేవీఆర్‌ని బుధవారం ఐకేపీ వీవోఏల సంక్షేమ సంఘం నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పఠాన్ గౌస్‌ఖాన్, జిల్లా అధ్యక్షుడు శివరాంనాయక్, కార్యనిర్వాహక అధ్యక్షులు సరిత, ప్రతినిధులు శివకుమార్, అంకం కిషోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'కేవీఆర్‌కు అండగా ఉంటాం'

భిక్కనూరు: ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు కామారెడ్డి ఎమ్మెల్యే కేవీఆర్ ప్రకటించిన ప్రణాళికకు తమ సంఘంలో ఉన్న ప్రతి వైద్యుడు అండగా ఉంటారని పీఎంపీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులగం మోహన్ అన్నారు. ఆయన బుధవారం పీఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్‌కిషన్‌గౌడ్‌లతో కలిసి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కేవీఆర్‌తో మాట్లాడి ప్రజలకు వైద్యసేవలు అందించే కార్యక్రమంలో తమ సంఘం సభ్యులు కూడా అండగా ఉంటారని హామీ ఇచ్చారు. పీఎంపీల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎస్‌డీ చారి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు చంద్రశేఖర్, సురేందర్, రామారావు పాల్గొన్నారు.

శుభాకాంక్షల వెల్లువ

కామారెడ్డి టౌన్: కామారెడ్డి ఎమ్మెల్యే కేవీఆర్‌కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహానికి బుధవారం భారీగా అభిమానులు, పార్టీ శ్రేణులు, ఆయా సంఘాల ప్రతినిధులు, టీయూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నేతలు రమణారెడ్డిని ఘనంగా సన్మానించారు.

కార్యకర్తలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటా

- కాంగ్రెస్ నేత ఏనుగు రవీందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఏనుగు రవీందర్‌రెడ్డి

బాన్సువాడ: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ నేత ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం బీర్కూర్‌లోని మున్నూరుకాపు కల్యాణ మండపంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తనకు ఇంత భారీ ఓట్లు రావడానికి కారణమైన కార్యకర్తలకు అండగా ఉంటానని, నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో స్థలం కొని ఇల్లు కట్టుకుని నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రతి పేదవాడికి అందేలా చూడాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం ఇప్పటి నుంచి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. నాయకులు బోయిని శంకర్, ఇక్బాల్, కాంత్‌రెడ్డి, యామ రాములు, సానెపు గంగారం, కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

సీఎంగా రేవంత్.. కాంగ్రెస్ సంబురాలు



డీసీసీ అధ్యక్షుడికి స్వీట్ తినిపిస్తున్న కార్యకర్త



పిట్లంలో సంబరాలు చేసుకుంటున్న నాయకులు



నిజాంసాగర్‌లో ..

కామారెడ్డి టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు, సీఎంగా రేవంత్‌రెడ్డి ఎన్నిక పట్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంబురాలు జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా చౌక్‌లో టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు కై లాస్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందన్నారు. నాయకులు గడ్డం చంద్రశేఖర్, పండ్ల రాజు, అశోక్‌రెడ్డి తదితరులున్నారు.

పిట్లంలో..

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బోడ్లరాజు, నాయకులు అద్నాన్ మహి, షకీల్, అజ్మత్, నితిన్, పాష పాల్గొన్నారు.

నిజాంసాగర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్): సీఎంగా రేవంత్‌రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నిజాంసాగర్, జుక్కల్ మండలాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. నాయకులు జయప్రదీప్, రవీందర్‌రెడ్డి, మల్లికార్జున్, సంగమేశ్వర్‌గౌడ్, ఆకాష్, విఠల్ పాటిల్, సాయిలు, ఇమ్రాన్‌ఖాన్, దేవిదాస్, తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష




గాంధారి(ఎల్లారెడ్డి): పంచాయతీ కార్యదర్శులతో వివిధ అంశాలపై బుధవారం సమీక్షించినట్లు ఎంపీడీవో సతీష్ తెలిపారు. ఉపాధి హామీ పనులు, గ్రామాల్లో పారిశుధ్యం, హరితహారం మొక్కల పెంపకం కోసం ఏర్పాట్లు, తదితర విషయాలపై సమీక్షించి పలు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

'ఆవాస ప్రాంత పాఠశాల ఏర్పాటు చేస్తాం'



రామారెడ్డి: ఉప్పల్‌వాయి గ్రామ పరిధిలో ఇటుక బట్టీలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల పిల్లల కోసం ఆవాస ప్రాంత పాఠశాల ఏర్పాటు చేస్తామని సీఆర్‌పీ మహమూద్ తెలిపారు. బుధవారం ఇటుక బట్టీలో సర్వే నిర్వహించి, పిల్లల వివరాలను జిల్లా అధికారులకు పంపినట్లు ఆయన పేర్కొన్నారు. అధికారుల ఆదేశాలు వచ్చిన వెంటనే ఆవాస ప్రాంత పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు.

'సోషల్ మీడియాలో అసత్య ప్రచారం సరికాదు'



భిక్కనూరు: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని ఆ పార్టీ భిక్కనూరు పట్టణాధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దుంపల మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు మైపాల్‌రెడ్డిలు అన్నారు. బుధవారం వారు భిక్కనూరులో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా పాలన ప్రారంభించక ముందే కొందరూ బీఆర్ఎస్ నేతలు సోషల్‌మీడియాలో పథకాల అమలు లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇది వారి కుసంస్కరానికి నిదర్శనమన్నారు.

సమాచారం..

నేడు బీఎల్‌వోలతో సమావేశం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వివిధ గ్రామాల బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించనున్నట్లు స్థానిక తహసీల్దార్ మహేందర్ కుమార్ తెలిపారు. ఓటర్ జాబితా సవరణపై సమావేశంలో బీఎల్‌వోలకు పలు సూచనలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఓపెన్ పది, ఇంటర్‌లో ప్రవేశాలకు మరో అవకాశం

పెద్దకొడప్‌గల్(జుక్కల్): ఓపెన్ పది, ఇంటర్‌లలో ప్రత్యేక ప్రవేశాల షెడ్యూల్ ప్రారంభమైందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దకొడప్‌గల్ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ సీజీ కిషన్ బుధవారం తెలిపారు. ఏవైనా సమస్యలతో మధ్యలో బడి మానేసిన వారు 14 ఏళ్లు ఉంటే పది పరీక్షలకు, పది పాసై రెగ్యులర్‌గా ఇంటర్ చేయని వారు ఓపెన్ ఇంటర్‌లలో ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. కేవలం నాలుగు నెలల్లోనే ఓపెన్‌లో పది, ఇంటర్ పూర్తి చేయవచ్చని, ఈ నెల 30న శాసనసభ ఎన్నికల కారణంగా అనేక మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోలేకపోయారని, అందువల్ల ప్రభుత్వం చివరి ఆఖరి అవకాశంగా అపరాధ రుసుముతో గడువును పెంచిందని చెప్పారు. ఇతర వివరాలకు 9866343898 సంప్రదించాలని కోరారు.

ఓటమికి కారణాలపై సమీక్షిస్తాం

- బీజేపీ నేత వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న సుభాష్‌రెడ్డి

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో బీజేపీ ఓటమికి గల కారణాలపై సమీక్ష నిర్వహిస్తామని, జరిగిన తప్పిదాలను సవరించుకుంటామని బీజేపీ నాయకులు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎల్లారెడ్డిలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీకి ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి ఆదరించారని అన్నారు. ఎన్నికలలో సహకరించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో వెనకబడ్డామని అన్నారు. రానున్న ఎన్నికలలో లోపాలను సరిచేసుకుని ముందుకు సాగుతామన్నారు. నాయకులు దేవేందర్, బాలకిషన్, సతీష్, ధనుంజయ్, ఆఫీజ్ తదితరులున్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



బిచ్కుందలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

బిచ్కుంద(జుక్కల్): సీజనల్ వ్యాధుల బారినపడకుండా నివారణ చర్యలు తీసుకోవాలని బుధవారం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అధికారులు సీజనల్ వ్యాధుల బారిన పడిన వారి వివరాలు సేకరించి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యుడు ఉమాకాంత్ మాట్లాడుతూ.. అంటు వ్యాధులు వ్యాప్తి చెందకముందే జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం, జలుబు, దగ్గు ఇతర వ్యాధులు వచ్చిన వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని కోరారు. అనంతరం మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యులు సుప్రియ, హన్మాగౌడ్, దుర్గామణి తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

- మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే



పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే సింధే

బిచ్కుంద(జుక్కల్): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అడుగు జాడలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే అన్నారు. బుధవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు, మాట్లాడే స్వేచ్ఛను రాజ్యాంగం ద్వారా అంబేడ్కర్ కల్పించారని అన్నారు. ఆయన చేసిన సేవలు దేశంతో పాటు విదేశాలలో కూడా ఎంతో పేరు ప్రఖ్యాతులు పొంది ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. ఎంపీపీ అశోక్, ఏఎంసీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్, బీఆర్ఎస్, దళిత నాయకులు నాల్చర్ రాజు, రాంచందర్, వెంకట్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు సక్రమంగా బోధించాలి



ఎల్లారెడ్డి: విద్యార్థులకు సక్రమంగా బోధన చేయాలని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కళాశాలలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు.

ప్రజలకు రుణపడి ఉంటాం



వెంకట్‌గౌడ్

బీబీపేట: ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి మండలంలోని పలు గ్రామాల్లో అత్యధిక మెజార్టీ ఇచ్చిన ప్రజలకు రుణపడి ఉంటామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చెల్లాపురం వెంకట్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్‌కు నియోజకవర్గంలోనే అత్యధిక మెజార్టీ ఇచ్చి, కేసీఆర్‌ను గెలిపించడానికి కృషి చేశారని పేర్కొన్నారు. అంతే కాకుండా కేసీఆర్ సొంత గ్రామంలో సైతం బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానప్పటికీ గెలుపొందిన పార్టీకి అన్ని విధాలా సహకరిస్తామని పేర్కొన్నారు.